బాపునగర్, వివేక్‌నగర్‌లో వీధి దీపాలు ఏర్పాటు


బాపునగర్‌లో ఏర్పాటు చేసిన బల్బు

చిక్కడపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వీధిదీపాలు ఏర్పాటు చేయరా శీర్షికతో ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన వార్తలకు జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రిసిటి విభాగం స్పందించింది. బుధవారం ఏఈ సౌమ్య పర్యవేక్షణలో బాపునగర్‌లో నాలుగు నూతన వీధిదీపాలు ఏర్పాటు చేశారు. వివేక్‌నగర్‌లో కేబుల్ కట్ కావడంతో బల్బులు వెలగడంలేదని గుర్తించి కట్ అయిన కేబుల్‌ను సరిచేయడంతో బల్బులు వెలిగాయి. ఈ సందర్భంగా బస్తీవాసులు ఎం.వి. శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బస్తీ దవాఖానా ఏర్పాటుకు కృషి : పావని


శాంతియువజన సంఘం బస్తీలోని ఖాళీస్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ శాంతి యువజన సంఘం బస్తీలోని ఖాళీస్థలంలో బస్తీ దవాఖానా ఏర్పాటుకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ హామీనిచ్చారు. బస్తీవాసులు తమ బస్తీలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడంతో బుధవారం ఆమె బస్తీలో బస్తీవాసులతో కలిసి పర్యటించారు. బస్తీలో ఖాళీగా ఉన్న స్థలంలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీంతో దవాఖానా ఏర్పాటుకు కృషి చేస్తానని, సంబంధిత జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో చర్చిస్తానని ఆమె బస్తీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, నాయకులు ఆనంద్‌రావు, సాయికుమార్, బస్తీనాయకులు రాజు, పెంటయ్య, గణేష్, శివ, వేణు, హరినాథ్, నూరుద్దీన్, మురళి పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు


గురుచరిత్ర పారాయణం చేస్తున్న సాయిబాబా సంస్థాన్ పారాయణ బృందం

నల్లకుంట, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : బాగ్‌అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో బుధవారం ఆంజనేయస్వామి, దత్తాత్రేయస్వామి, షిరిడీ సాయిబాబాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సాయిబాబా సంస్థాన్ పారాయణ బృందంచే ఉదయం 9నుంచి సాయంత్రం వరకు శ్రీగురు చరిత్ర సంపూర్ణ పారాయణం జరిగింది. ఉదయం కాకడ హారతి, బాబాకు దివ్య మంగళస్నానం గావించి అర్చన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు దత్త జయంతి వేడుకలు

దత్త జయంతి వేడుకలు గురువారం నిర్వహిస్తున్నట్లు సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణస్వామివ్రతం, సాయంత్రం 6.30గంటలకు ప్రత్యదత్త వ్రతం ఉంటుందని తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, భక్తులు

చిక్కడపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,16,182 వచ్చింది. బుధవారం ఆలయంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, ఆలయ ఛైర్మన్ జానకి సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, భక్తులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా సుధాకర్, దేవనాథం మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

అయ్యప్ప మహాపడిపూజ


మహాపడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

రాంనగర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాంనగర్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, గురుస్వాములు చొక్కారపు రఘురాములు గుప్తా, శ్రీకాంత్‌గుప్తా, రజనీకాంత్‌గుప్తాల ఆధ్వర్యంలో రాంనగర్ డివిజన్ జెమినికాలనీలోని పవిత్రనగర్‌లో 42వ అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం కనులపండువగా జరిగింది. బ్రహ్మశ్రీ చంద్రమౌళి, వెంకటేశ్వరశర్మ పూజారుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ ఘనంగా సాగింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

చిక్కడపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ అష్టలక్ష్మీ ఆలయం వద్ద ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప గురుస్వామి కాజా పూర్ణచందర్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. దాదాపు 100మందికి అన్నదానం జరిగింది. ప్రతి బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు.

6న అంబేడ్కర్ స్మారకోపన్యాసం

బర్కత్‌పుర, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 6న స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి గనుముల జ్ఞానేశ్వర్‌లు తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఈ స్మారకోపన్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కె.రామచంద్రమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ఈ స్మారకోపన్యాసం చేస్తారని వారు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ ఏడీఈలు జి. నాగేశ్వరరావు, డి.వినోద్‌కుమార్ తెలిపారు. డిడికాలనీ, బర్కత్‌పురా డిపో, గాంధీకుటీర్, మేల్కోటె, విఠల్‌వాడి, కూచిపూడి, ఆర్‌కె మఠ్, దిల్‌కుష 11కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1, కమలానగర్, గోల్నాక, బర్కత్‌పుర, నల్లకుంట మార్కెట్, ఆజామాబాద్ కీఎస్ఎస్, రామ్‌నగర్, ముషీరాబాద్, షాదాన్ కాలేజ్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి


తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకుడు మసూద్, జహీరుద్దీన్

ముషీరాబాద్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ మసూద్ డిమాండ్ చేశారు. బుధవారం ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు కాంగ్రెస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా మంజూరు కావడం లేద ని ఆరోపించారు. ఈ విషయాన్ని ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు జహీరుద్దీన్, అక్బర్‌అలీ, రహీం, అల్లావుద్దీన్ ఉన్నారు.

రాజకీయ పార్టీలు బీఎల్‌ఏల జాబితా సమర్పించాలి

● డీఎంసీ రామానుజులరెడ్డి

రాంనగర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నిబంధన ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు పార్టీలపరంగా బీఎల్‌ఏల జాబితాను సమర్పించాలని ముషీరాబాద్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ డీఎంసీ రామానుజులరెడ్డి సూచించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల దరఖాస్తులను


అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎంసీ రామానుజులరెడ్డి

పూర్తిచేయడం జరుగుతుందన్నారు. చిరునామా మార్పు కోసం చేసిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. చనిపోయిన వారికి సంబంధించిన ఆధారాల ప్రకారం వాటిని తొలగిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డబుల్ ఓట్లను తొలగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు తిరుమల్, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ రమేష్‌రామ్, బీఆర్‌ఎస్ గాంధీనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, టీడీపీ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్, ఎంఐఎం, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంబర్‌పేట సర్కిల్‌లో..

ఎన్నికల నిబంధనలను అన్ని పార్టీలు పాటించాలని అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతిదివాకర్ ప్రసాద్ సూచించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు, డబుల్ ఓట్ల తొలగింపు, చనిపోయిన వారి ఓట్ల


అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతి దివాకర్‌ప్రసాద్

తొలగింపు, పోలింగ్‌బూత్‌ల ఏర్పాటుపై చర్చించారు. అన్ని పార్టీలు పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఏల లిస్టు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, అబ్దుల్ ఖలీల్, శ్రీహరి, కె.చంద్రశేఖర్, అధికారులు బి.రవీందర్, వై.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిది

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాధనలో శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో ఆత్మబలిదానం చేసిన శ్రీకాంతాచారి విగ్రహాన్ని బుధవారం ఆయన అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు శ్రీకాంతాచారి చేసిన బలిదానం ఉద్యమాన్ని ముందడుగు వేసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం మరచిపోదు

● తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్

రాంనగర్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన కాసోజు శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం మరచిపోదని తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని ఫ్రంట్ కార్యాలయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటా


శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు

నికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ కోసం బీసీలు ప్రాణత్యాగాలు చేస్తే అగ్రకులాలవారు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని అన్నారు. జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 46ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ కన్వీనర్ ఆయిలి వెంకన్నగౌడ్, వైస్ ఛైర్మన్ దుర్గయ్యగౌడ్, కన్వీనర్లు బైరు శేఖర్, అంబాల నారాయణగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, బోయ గోపీ, నాగభూషణం, మధుసూదన్‌చారి, విజయ్‌కుమార్‌గౌడ్, దామోదర్‌గౌడ్, ప్రమీల, హర్షవర్ధన్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

అంబర్‌పేట : బీజేపీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబర్‌పేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, నాయకులు మైలారం రాజు, వెంకటస్వామిగౌడ్, బిక్షపతి, యాదగిరి, రాజు, నేత శ్రీనివాస్, మనోజ్ పాల్గొన్నారు.

గోల్నాక : అంబర్‌పేట సీపీఎల్ రోడ్‌లోని శ్రీకాంతాచారి చౌరస్తాలో శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్‌ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఆర్.కె. బాబు, ఎ.సురేష్‌గౌడ్, నల్లగొండ నరేందర్, నిరంజన్ పూలే, నిమ్మల యాదగిరి, రుద్రయ్య, కరుణాకర్‌గౌడ్, బాలరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే గోపాల్

ముషీరాబాద్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లోని శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ డీఈ గీతకుమారితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని శ్మశానవాటికలలో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలను వెనువెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయడంతో పాటు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం పాదయాత్ర చేసి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసు


గంగపుత్ర శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్‌ఎంసీ డీఈ గీతకుమారి తదితరులు

కున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, టెంట్‌హౌస్ శ్రీనివాస్, మహమ్మద్ ఆబేద్, గంగపుత్ర సంఘం నాయకులు జి.ప్రసాద్, గోరఖ్‌నాథ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్

రాంనగర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు సిల్వేరు కాశీనాథంలు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దివ్యాంగుల సాధికారత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పీడబ్ల్యూడీ చట్టం ప్రకారం ప్రభుత్వ భవనాలలో దివ్యాంగుల కోసం ర్యాంప్ నిర్వహించాలని, పెన్షన్ పెంచాలన్నారు. రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని, ట్రై సైకిల్ ఇవ్వాలని సూచించారు. ఈ సంద


మాట్లాడుతున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్

ర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడంతోపాటు పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాల్‌రాజ్ గౌడ్, ఆజ్మీరా నాజునాయక్, ఎస్.ప్రకాష్, నాగునగేష్, ఏబీఆర్.మోహన్, రవీంద్రాచారి, ప్రమీల, మూస్సీ, రాజశేఖర్, జోగిందర్, నర్సింగ్, బీ.ఏ.నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

● బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్

రాంనగర్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : హిందూ దేవతలను అవమానపరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ డిమాండ్ చేశారు. హిందూ దేవతలను హేలన చేస్తూ సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు బుధవారం పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మల్లంపేట రమేష్‌రామ్ ఆధ్వర్యంలో రాంనగర్‌చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భరత్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి, రాంనగర్, ముషీరాబాద్ కార్పొరేటర్లు కె.రవిచారి, సుప్రియానవీన్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాతిరి పార్థసారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్.శేషసాయి, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్, బీజేవైఎం సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, బీజేవైఎం నాయకుడు గడ్డం నవీన్, నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ చౌరస్తాలో..

బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శి బొల్లంపల్లి రాంరెడ్డి, బీజేవైఎం నాయకులు జమల్‌పూర్ ఆయూష్‌ల ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.


రాంనగర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి, బండారు విజయలక్ష్మి, రమేష్‌రామ్

ఛేనెంబర్ చౌరస్తాలో..

గోల్నాక : బీజేపీ గోల్నాక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం దిష్టిబొమ్మను ఛేనెంబర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్, పార్టీ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎం.శ్యామ్‌రాజ్, కార్యాలయ కార్యదర్శి రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.


సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భరత్‌గౌడ్, రాంరెడ్డి, ఆయూష్

బర్కత్‌పుర చౌరస్తాలో..

బర్కత్‌పుర : సీఎం అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం బర్కత్‌పుర చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు నంద కిషోర్‌యాదవ్, సి.వినోద్‌యాదవ్, సుభాష్‌పటేల్, అరవింద్, కృష్ణకుమార్, బల్బీర్, ఎం.నర్సింగ్‌రావు, భీమ్‌రాజ్, ఆర్.సంతోష్ పాల్గొన్నారు.

తిలక్‌నగర్‌లో..

నల్లకుంట: డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో తిలక్‌నగర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ యాకర అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేష్ మా ట్లాడుతూ సీఎం హోదాలో ఉండి హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌రాజ్ ముదిరాజ్, మధుసూదన్‌యాదవ్, కే.బీ.నర్సింగ్‌రావు, కె.లక్ష్మణ్‌కుమార్, బాబు, కిషోర్‌కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వివిధ శాఖల అధికారులు

సర్వీస్ రోడ్డు పనులు పూర్తిచేయాలి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక, డిసెంబర్ 3(ఆంధ్రజ్యోతి): ఛేనెంబర్ నుంచి గోల్నాక వరకు ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఛేనెంబర్ నుంచి గోల్నాక వరకు పర్యటించి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు పనులను పరిశీలించారు. సర్వీస్ రోడ్డు నిర్మాణ పనుల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల బాధలు, ఇబ్బందులు పట్టించుకోకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబని అధికారులను నిలదీశారు. అత్యవసరంగా పనులను పూర్తిచేసి ప్రజలకు సర్వీస్ రోడ్డును అందుబాటులోకి తీసుకరావాలని ఆయన ఆదేశించారు. ఫ్లై ఓవర్‌ను రెండువైపులా పర్యటించి అక్కడక్కడ నెలకొని ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి సత్వరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ, జలమండలి, ట్రాఫిక్ అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, ఎ.సురేష్‌గౌడ్, రెడపాక రాము, వై.బుచ్చిరెడ్డి, బి.నర్సింగ్‌రావుయాదవ్, ప్రభాకర్‌ముదిరాజ్, పడకంటి అంజయ్యచారి, బాలరాజు, రుద్రయ్య, పి.సంతోష్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంజనికుమారిని సన్మానిస్తున్న అతిథులు, నిర్వాహకులు

మధురంగా గానగంధర్వారాధన

చిక్కడపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంధ్యా సరాగాల పల్లవి ఆధ్వర్యంలో అమరగాయకుడు ఘంటసాల జయంతి సందర్భంగా బుధవారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించిన ఘంటసాల గాన విభావరి గానగంధర్వారాధన మధురంగా సాగింది. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కామేశ్వరి, ఎం. లక్ష్మి, సుమేధ, మహాలక్ష్మి, వెంకటలక్ష్మి, వేణుగోపాల్, ఆలీ, కుమార్, రామ్‌గోపాల్, సుబ్రహ్మణ్యం, దాసు, విప్లవ్, చంద్రశేఖర్‌లు ఘంటసాల గీతాలను ఆలపించారు. ఈసందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త పివిపి అంజనికుమారిని సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీ అధికారి ఎస్ ఎన్ షా నఖ్వీ, ప్రముఖ గాయకులు టి. రామోజీ, జి వి రమణారెడ్డి, కళాపోషకులు మురళీ, ప్రముఖ వ్యాపారి వి. మురళీలు పాల్గొని మాట్లాడుతూ ఘంటసాల గానం తెలుగు జాతి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. నిర్వాహకులు భాగ్యలక్ష్మి సభాసమన్వయం చేశారు.


సూరజ్‌నగర్ వైపు ర్యాంపు ఏర్పాటు చేసిన దృశ్యం

లింక్‌బ్రిడ్జ్ పనులు పూర్తి


బ్రిడ్జిపైన ఫుట్‌పాత్‌పై టైల్స్ వేస్తున్న సిబ్బంది

చిక్కడపల్లి : అశోక్‌నగర్ నాలాపై ఏర్పాటు చేసిన లింక్ బ్రిడ్జ్ పనులు పూర్తయ్యాయి. చిక్కడపల్లి నుంచి లి బర్టీ వెళ్లడానికి గాను అశోక్‌నగర్‌నాలాపై రూ.6 కోట్లతో బ్రిడ్జ్‌ను రెండు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నారు. సూరజ్‌నగర్‌వైపు ర్యాంపు పనులు పూర్తయ్యాయి. బ్రిడ్జ్‌కి ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేసి రంగులు వేశారు. బ్రిడ్జ్ పైన ఫుట్‌పాత్‌పై టైల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వాహనచోదకులు, పాదచారులు ఈ బ్రిడ్జ్‌ను ఉపయోగిస్తున్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సంప్రదించగా మరికొద్ది రోజుల్లో బ్రిడ్జి ప్రారంభం అయ్యే అవకాశం ఉందని వివరించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బుద్వేల్ - ఉందానగర్ రైల్వే స్టేషన్ల నడుమ 35ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి విక్రయదారి అరెస్ట్

ముషీరాబాద్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : ముషీరాబాద్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఎక్సైజ్‌శాఖ ఎస్.టి.ఎఫ్.డీటీం సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన సందీప్ (22) గాంధీనగర్ పార్కు వద్ద గంజాయి విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి 520గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. కేసును ముషీరాబాద్ ఎక్సైజ్ సీఐ రామకృష్ణ ఇతర వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.